International Journal for Multidisciplinary Research (IJFMR)
E-ISSN: 2582-2160 ● Website: www.ijfmr.com ● Email: editor@ijfmr.com

# Neti Telugu Bashaku Patrikala Avashyakatha

## నేటి తెలుగు భాషకు పత్రికల ఆవశ్యకత

**Dr. Bashetty Latha**

Lecturer in Telugu, K.V.R. Govt. Degree College for Women (Autonomous), Kurnool. A.P.

పరభాషా వ్యామోహంలో పడి మాతృభాషపై మమకారం మృగ్యమైపోతున్న తరుణంలో "అధికార భాషగా తెలుగు అమలు – ఆచరణాత్మకత" అన్న అంశంపై జాతీయ సాహితీ సదస్సును నిర్వహిస్తున్న మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారికి ముందుగా అభినందనలు.

"పుర్రెకో బుద్ధి – జిహ్వకో రుచి"

అన్నట్లుగా నేడు కాల ప్రవాహానికి కట్టూ, బొట్టే కాకుండా భాష కూడా ప్రభావానికి గరౌతూనే ఉంది. మాతృభాష అయిన తెలుగులో నేడు అనేక పరిణామాలు కన్పిస్తున్నాయి. ఈ పరిణామాల వల్ల తెలుగు భాషా పదజాలంను ఎక్కువ స్థాయిలో కోల్పోతున్నాం. కాటట్టి తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి అవసరం ఉంది. మానవుడు సంఘజీవి. తన గురించి కాకుండా ఇతరుల గురించి తెలుగుకోవడానికే ఎక్కువ తాపత్రయపడటం సహజం. అందుకే నేడు పత్రికలు సమాజం నుండి విడదీయలేనంతగా ముడివేసుకుపోయాయి. ఇంకా చెప్పాలంటే పొద్దున్నే సూర్యోదయం అయిన కాకపోయినా నిద్రలేవగానే మనల్ని పలకరించే వార్తాయుగం ఇది. ప్రపంచంలోని వింతలు, విశేషాలు, సంఘటనలు ఎన్నో సమాచారాలు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, పాలనా రంగం, రాజకీయాలు, తీవ్రవాదుల విధ్వంసాలు, కరువు, కార్మికుల స్థితిగతంలు... ఇలా ఆఫ్రికాలో ఆకలిచావు నుండి అనకాపల్లిలో అరిసెల వరకు అన్ని వార్తలను విశదంగా తీసుకొచ్చి మనకళ్ళ ముందు ఉంచే నేస్తం. "పత్రిక".

ఇది సమాచార యుగం. ప్రపంచం నలుమూలలా ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో ప్రపంచమంతా తెలిసిపోతుంది. కారణం "మీడియా" మీడియా రెండు రకాలు.

1. ప్రింట్ మీడియా 2. ఎలక్ట్రానిక్ మీడియా

ప్రింట్ మీడియాకి చెందినవి పత్రికలు. ఎలక్ట్రానిక్ మీడియాకు ఏమాత్రం తీసిపోకుండా ముందుకు సాగుతున్న యుద్ధనౌక పత్రిక. పత్రికలు దిన, వార, మాస, పక్ష, వార్షిక, ద్వైమాస, త్రైమాసిక పత్రికలు కన్పిస్తున్నాయి.

వీటిని క్రింది విధంగా విభజించవచ్చు.

1. సాహిత్య పత్రికలు
2. రాజకీయ పత్రికలు
3. స్త్రీల పత్రికలు
4. బాలల పత్రికలు
5. సినిమా పత్రికలు
6. ఇతరములు

"భాషను అభివృద్ధి పరచడం పత్రికల బాధ్యతలో ఒకటి" అని కొక్కొండ వెంకటరత్నం పంతులు గారు చెప్పినట్లు పత్రికలన్నీ కూడా నేడు తమవంతు ప్రయత్నంగా తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయనే చెప్పుకోవాలి. అన్ని రకాల సమాచారంతో పాటుగా తెలుగు సాహిత్య సమాచారాన్ని ప్రతి సోమవారం అందిస్తూ తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తున్న పత్రిక వివరాలు ఇలా ఉన్నాయి.

| పత్రిక పేరు | సాహిత్య వేదిక పేరు |
|---|---|
| 1. ఆంధ్రభూమి | సాహితీ |
| 2. సూర్య | అక్షరం |
| 3. ఆంధ్రప్రభ | సాహితీ గవాక్షం |
| 4. ఆంధ్రజ్యోతి | వివిధ |
| 5. వార్త | చెలి |
| 6. విశాలాంధ్ర | సాహిత్యానుబంధం |
| 7. ఈనాడు | వారపత్రిక |
| 8. సాక్షి | వారపత్రిక |

మాస పత్రికలు :

1. తెలుగు వెలుగు 2. ప్రస్థానం 3. చినుకు 4. ప్రజాసాహితి 5. వీక్షణం 6. మిసిమి

ఈ పత్రికలన్నీ కూడా తెలుగు సాహిత్య వికాసానికి చాలా కృషి చేస్తున్నాయి. వీటి వల్ల తెలుగులోని కథలు, నవలలు, కవిత్వాలు, కొత్త కొత్త ప్రక్రియలు విస్తృతం గా తెలుగు పాఠకులకు అందుబాటులో వస్తున్నాయి. ఏదైనా ఒక భాష అభివృద్ధి చెందాలంటే నిరంతరం కొనసాగాలి. ఎప్పుడైతే ఈ సంబంధం తగ్గుతుందో అప్పుడు మాతృ భాష స్థానంలో అన్యభాషల ప్రభావం కన్పిస్తుంది. అవసరార్థం అన్యభాషా పదాలను తెలుగులోకి అనువదించుకోవాలి. అనువదించిన పదాలు ప్రజల వ్యవహారంలోకి చేరేవిధ ంగా పత్రికలు – ప్రసార సాధనాలు కృషి చేయాలి. తెలుగు భాష అభివృద్ధి కోసం పత్రికలలో క్రింది అంశాలు అనుసరించినట్లైతే మరింత బలం చేకూరడానికి అవకాశం ఉ ంది. అవి

1. సులభశైలి :

ఏ పత్రిక అయినా సమాజంలో ఉన్న సామాన్య పాఠకులు కూడా చదివి అర్థం చేసుకోగలిగేటట్లు ఉండాలి. కాబట్టి అందుకోసం పత్రికల్లో శాస్త్రాంశాలతో పనిలేకుండా వీలైనంత సులభశైలిలో పదప్రయోగ పద్ధతులను, వాక్య నిర్మాణ పద్ధతులను అనుసరించాలి. అప్పుడు పాఠకులకు ఆ భాషపై మక్కువ పెరుగుతుంది.

2. మాండలిక భాష ప్రయోగం :

పత్రికలలో సాధారణంగా వాడే ప్రామాణిక భాషతో పాటుగా మాండలికాలు, సాధుప్రయోగాలు, వర్తమాన ప్రమాణాలు, ఒకే ఒక అర్థానిచ్చే పదాలు, పదసంబధ ాలు ఉపయోగించాలి. అప్పుడే తెలుగు భాష అభివృద్ధి జరుగుతుంది. ఈనాడు దినపత్రికలో ప్రతిరోజు 4వ పేజీలో “పుణ్యభూమి” శీర్షికతో ప్రచురితమవుతున్న వ్యాసంలో ప్ర ాంతియ మాండలిక భాషనే వాడడం చూడవచ్చు.

ఉదాహరణ :

“దేవలోకంలో కలకలం” అన్న వ్యాసంలో ఏమోయ్, భేషుగ్గా, కాస్త బుర్రవాడోయ్, ఓసోస్, ఇంతేనేటి, తర్జనభర్జనలు, నానేటంటాను.... మొదలైన మాండలిక ప దాలకు ప్రాణం పోస్తున్నాయి నేటి పత్రికలు.

3. పారిభాషిక ప్రయోగం :

మాతృభాష విజ్ఞాన వినిమయ సాధనం. పత్రికలు విషయ ప్రధానమైనవి. ఆంగ్లంలో కమ్యూనికేషన్ అన్ని మాటను తెలుగులో “విషయ ప్రసారం” అని అంటునా ్నం. ప్రపంచంలో ఏదో ఒక మూల ఏదో ఒక కొత్త విషయం / వస్తువు రూపొందుతూ ఉన్నాయి. ఆ వస్తువు గురించి మాతృభాషలో చెప్పడానికి అవసరమైన పదజాలం లేన పుడు నూతన పదాన్ని మాతృభాషలో క్లుప్తంగా, పాఠకునికి స్పష్టంగా తెలిపేందుకే పారిభాషిక పదాలు ఉపయోగపడుతాయి. ఈ పారిభాషిక పదాలవల్ల మాతృభాష సుసంప న్నమౌతుంది. విజ్ఞానం కూడా పెరుగుతుంది.

ఉదాహరణ :

| | | | |
|---|---|---|---|
| ______________ | Satelite | = | ఉపగ్రహం |
| ______________ | Missile | = | క్షిపణి |
| ______________ | Nuclear Power | = | అణుశక్తి |
| ______________ | Satelite | = | జలాంతర్గామి |
| ______________ | Satelite | = | ఉన్నత న్యాయస్థానం |
| ______________ | Satelite | = | అంతర్జాలం |
| ______________ | Satelite | = | చరవాణి |

4. పదాలలో ఏకరూపకత :

పత్రికలల్లో ప్రయోగించే పదాలకు ఏకరూపకత ఉండేటట్లు చూసుకోవాలి. పదాల్లో ఏకరూపకత లేకపోతే పాఠకుడు తప్పుగా అర్థం చేసుకోగలడు. వేరువేరు పద ాలేమో అన్న అనుమానానికి దాదితీస్తుంది.

ఉదాహరణ : సమైక్యాంధ్ర - సమైఖ్యాంధ్ర

పండిత్ - పండిట్

ఋణం - రుణం

నావీ - నేవీ

శత్రువు - శతృవు

ధ్రువ - ధృవ

శ్రుతి - శృతి

తెలుగుభాషలోని చాలా పదాలకు రెండు, మూడు అర్థాలు ఉంటాయి. ఒక్కోసారి కాలక్రమంలో ఆ అర్థం మారుతూ కన్పిస్తుంది. ఈ మార్పులను గుర్తించి ఎక్కడ ఏ పదాన్ని వాడాలో తెలుసుకొని వాడాలి. అప్పుడు పాఘకుడికి సులభంగా అర్థమౌతుంది. దీన్నే ఔచిత్యం అని అంటారు. పత్రికలు సమకాలీన చరిత్రకు నిలువద్దం అంటారు. అంటే ఏ విషయాన్ని అందించినా అది ఖచ్చితంగా, నిర్ధిష్టంగా ఉండాలి. అందరకీ తెలిసిన అర్థాల్లోనే వాడాలి.

ఉదాహరణ : రాష్ట్ర విభజన తర్వాత పోరాటాలాను తెలుపుతూ వాక్యాలు.

సమైక్యమే సర్వ సమ్మతం

సమైక్యమే నినాదం - లేదు నిదానం

సమైక్యాంధ్రతోనే సభిక్షాంధ్ర

సమైక్యమని - సమరధ్వని

మొదలైనవి సమకాలీన అంశాలకు ప్రతిరూపాలు. ఒక్కోసారి పత్రికలో వాడిన పదాలకు పాఠకులు వేరుగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉంది. కాబట్టి ఒక పదాని్న వాడేప్పుడు ఉద్దేశించిన అర్థం మాత్రమే పాఠకుడికి చేరుతుందా లేదా అన్నది గమనించాలి.

ఉదాహరణ :

1. ముడుపు – అనే పదానికి దేవుడికి మొక్కుకుని కట్టినటువంటి మూట అని అర్థం. అలాగే ప్రస్తుత కాలంలో లంచం ఇవ్వడం అనే అర్థంలో వాడుతున్నారు.

2. కుంభకోణం – అన్న మాటకు తమిళనాడులోని ఒక ఊరిపేరు. కానీ నేడు 'గోల్‌మాల్' అనే అర్థంతో పత్రికల్లో స్థిరపడింది.

5. నూతన పదసృష్టి :

కాలం పరిణామశీలం కలది. కాలంతో పాటు అనేక కొత్తకొత్త భావాలను వ్యక్తీకరించడానికి కొన్ని సార్లు కొత్త పదాలను సృష్టించడం జరుగుతుంది. సృష్టించిన కొత్త పదాలు జనవ్యవహారంలోకి వచ్చే బాధ్యతను పత్రికలు వహించాలి. అప్పుడు ఆ పదాల వల్ల తెలుగుభాష పరిపుష్టంగా మారుతుంది. ఒకప్పుడు ఏ భావాన్ని వ్యక్తం చేయాలన్నా తెలుగు మాటలతోనే వ్యక్తం చేయాలన్న పట్టుదల కన్పించేది. కానీ నేడు వ్యవహారంలో ఉన్న తెలుగు మాటలకు కూడా అన్యభాషా పదాలనే వాడుతున్నారు.

ఉదాహరణ : కంప్యూటర్, జర్నలిజం, ఇంజనీరింగ్, సీఎం., హైకోర్టు

నూతన పదసృష్టి ఆరు రకాలుగా జరుగుతుంది. అని జి.యస్.వరదాచారి గారు పేర్కొన్నారు. అవి :

1. ఉన్నమాటలకే కొత్త అర్థాలు కల్పించడం

   ఉదా : అకాశవాణి, విమానం, విద్యుత్తు

2. విస్తృతార్థాన్ని కుదించి నిర్ధిష్టతను ఆపాదించడం

   ఉదా : మంత్రి, ఆయుక్త, సచివాలయం

3. కొత్త రూపకల్పనలు చేయడం

   ఉదా : సాక్షరత, ప్రత్యర్పణం

4. భావానువాదం చేయడం

   ఉదా : కుటుంబ నియంత్రణ, వర్ధమాన దేశాలు

5. పదబంధాల అనువాదం

   ఉదా : శ్వేత పత్రం, సౌరశక్తి, వాతావరణ కాలుష్యం

6. అరువు తెచ్చుకోవడం

ఉదా : నోటీసు, లైసెన్సు, ఖరారు, స్మగ్లింగు, డ్రగ్స్

సరళీకరణ, ప్రపంచీకరణ, వాణిజ్యీకరణ వంటి చాలా నూతన పదాల నిర్మాణం భాషా వికాసానికి తోడ్పడతాయి. పత్రికలలో వర్ణక్రమ దోషాలు లేకుండా చూసుకోవాలి. అప్పుడే తెలుగుభాష అభివృద్ధి జరుగుతుంది.

| ఉదా : | తప్పు | ఒప్పు |
|---|---|---|
| | అస్థిత్వం | అస్తిత్వం |
| | ఆగంతకుడు | ఆగంతుకుడు |
| | సమైఖ్యాంధ్ర | సమైక్యాంధ్ర |
| | తృటిలో | త్రుటిలో |
| | శంఖుస్థాపన | శంకుస్థాపన |

జిల్లా ఎడిషన్లలో ఎక్కువగా ప్రాంతీయ వార్తలు కన్పిస్తాయి. వీటిలో మాండలికాలకు ప్రాధాన్యత కన్పిస్తుంది. మాండలికాలలో భాగమైన నుడికారాలు, సామెతలు, మొదలగునవి తెలుగుభాషా సంస్కృతికి అద్దంపట్టే అంశాలు. దినపత్రికల్లోనే కాకుండా కొన్ని వార పత్రికలు, మాస పత్రికలు కూడా భిన్న ప్రాంతాల మాండలికాల్లో రచనలు చేస్తున్న రచయితలను ప్రోత్సహిస్తూ రచనలను పత్రికల్లో ముద్రిస్తున్నారు.

సమాజంలో మార్పులు సహజం. మార్పును. ఆపడం ఎవరితరమూ కాదు. కానీ ఆ మార్పును అందరికీ అన్ని విధాలా ప్రయోజనకారిగా మలచుకోవటంలోనే వ ంన విచక్షణ విజ్ఞన ద్యోతకం అవుతాయి.

'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక"

అని కాళోజీగారు అన్నట్లు పత్రికల్లో వచ్చే ప్రతి వార్త సమాజాన్ని సంస్కరించడానికి, భాషా సంస్కృతులను పెంపొందించి, ముఖ్యంగా నేటి సమాజంలో మానవతా విలువలను పెంచాల్సిన అవసరం చాలా ఉంది.

"దేశ భాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయులు

"ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని ప్రొఫెసర్ హాల్డేన్

మొదలయినవారందరూ పొగిడిన భాష తెలుగు భాష. తెలుగు భాషకు ఎలాంటి కొత్త భావాన్నయినా, ఆ భావానికి అనుగుణమైన పదజాలాన్ని సృష్టించుకొనే సామర్థ్యం ఉంది. అటువంటి గొప్ప తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తూ....

"కత్తికన్నా కలం మిన్న"

అన్న నినాదంతో అహర్నిశలు సేవ చేస్తున్న పత్రికల కృషి ప్రశంసనీయం. తెలుగు పాఠకులు, పాలనాధికారులు అందరూ తెలుగు భాషాభవృద్ధి కోసం కృసి చేసి అన్ని భాషల్లోకి తెలుగు భాష గొప్పది అన్న నినాదంతో అహర్నిశలు సేవ చేస్తున్న పత్రికల కృషి ప్రశంసనీయం. తెలుగు పాఠకులు, పాలనాధికారులు అందరూ తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేసి అన్ని భాషల్లోకి తెలుగు భాష గొప్పది అన్న ప్రఖ్యాతిని తీసుకురావాలని ఆశిస్తున్నాను.

చివరిగా – "వెయ్యి తుపాకీ గుండ్ల కన్నా, శత్రుత్వం వహించిన నాలుగు పత్రికలు భయంకరమైనవి" అని – నెపోలియన్ బోనోపార్టె అన్నాడు.

ఏది ఏమైనా అనేకరకాల పత్రికల వల్ల తెలుగు భాషల్లో ఈ పత్రికల వల్లనే అనేక రకాల మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పత్రికల్లోనే నేటి తెలుగు భాషాభివృద్ధికి ఉపయోగపడుతున్నామని నిర్మొహమాటంగా చెప్పవచ్చు.